సర్వే 99 శాతం పూర్తయింది..

- 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో డిప్యూటీ కమిషనర్లు వంశీకృష్ణ, గంగాధర్



భారతి వంశీకృష్ణ, డిప్యూటీ కమిషనర్, మూసాపేట్ సర్కిల్



బండి గంగాధర్, డిప్యూటీ కమిషనర్, కూకట్‌పల్లి సర్కిల్

రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్‌ఎంసీ ఏ పథకం ప్రవేశ పెట్టినా వాటిని ప్రజలకు చేరవేయడంలో ముందున్నాం. ప్రజా పాలన.. ప్రజా ప్రభుత్వం ఎలా ఉంటుందో మేము మా పరిధిలోని ప్రజలకు చేరువ అయ్యేలా కృషి చేస్తున్నాం. సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించి జీహెచ్‌ఎంసీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి. ఆరోగ్యకరమైన వాతావరణంలో ప్రజలు జీవించేలా దుకాణం వద్ద డస్ట్‌బిన్స్ ఏర్పాటు తప్పని సరి. బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం వేయకుండా ప్రజలకు ఎస్‌ఎఫ్‌ఏల చేత నివాసితులకు అవగాహన కల్పిస్తూ దశల వారీగా జీవీపీలను తొలగిస్తున్నాం. ఆదివారం మూసాపేట్, కూకట్‌పల్లి సర్కిళ్ల కమిషనర్లు భారతి వంశీకృష్ణ, బండి గంగాధర్ 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

\- కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 19(ఆంధ్రజ్యోతి)

లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా?

ప్రతి జీహెచ్‌ఎంసీ వార్డు పరిధిలో ప్రజాపాలన సేవా కేంద్రం ఉంది. ఎలాంటి అప్‌డేట్స్ ఉన్నా ప్రజా పాలన రసీదు చూసి వాటిని అప్‌డేట్ చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతోంది. గృహజ్యోతి 200 యూనిటర్ల వరకు కరెంట్ ఫ్రీ, రూ. 500కే గ్యాస్ పథకాలు 98శాతం వినియోగించుకుంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి పారదర్శకంగా వివరాలు సేకరిస్తున్నారు.

కొత్త రేషన్ కార్డుల సర్వే ఎలా జరుగుతోంది?

కొత్త రేషన్ కార్డుల కోసం పెట్టుకున్న దరఖాస్తులు పౌరసరఫరాల శాఖ ఇచ్చిన జాబితా ప్రకారం ఇంటింటి సర్వే జరుగుతోంది. మూసాపేట్ సర్కిల్‌లో 1157, కూకట్‌పల్లి సర్కిల్‌లో 2445కుటుంబాల జాబితా ఇచ్చారు. దాని ప్రకారం 99శాతం సర్వే పూర్తయింది. ఇల్లు సొంతమా? అద్దెనా? ఏం పనిచేస్తుంటారు? ఆదాయ వనరు ఏంటి? వారు ఉండే ప్రదేశం ఆధారంగా చేసుకొని సర్వే చేయించాం. దరఖాస్తు చేసుకున్న ఒక్క ఇంటిని విస్మరించకుండా క్షేత్రస్థాయిలో సర్వే జరిగేలా చూశాం.

ఆస్తి పన్ను వసూళ్లలో జాప్యం జరుగుతోందా?

ఆస్తి పన్ను వసూళ్లలో జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. ప్రజాపాలన దరఖాస్తులు పెట్టుకున్న వారి ఇళ్లకు వెళ్లి సమగ్ర కుటుంబ సర్వే, ఇందిరమ్మ ఇళ్ల సర్వే, కొత్త రేషన్ కార్డుల సర్వేతో పాటు జీఐఎస్ సర్వేకు కూడా ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు సేవలు అందించారు. దీనివల్ల వేగం తగ్గినా మార్చి 31 నాటికి టార్గెట్ రీచ్ అవుతాం.

ఆస్తి పన్ను కట్టని వారి సంగతేంటి ?

మూసాపేట్‌లో 18వేల నోటీసులు, కూకట్‌పల్లిలో 21వేల డిమాండ్ నోటీసులు రెడీ చేశాం. ఎక్కువ మొత్తంలో బకాయి పడ్డ టాప్-100 మంది డీఫాల్టర్స్‌ను గుర్తించి మొండి బకాయిలను వసూలు చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు రివ్యూలు చేస్తూ ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచాం.

పారిశుధ్య నిర్వహణలో మెరుగు పడినట్టేనా?

పరిసరాల పరిశుభ్రత విషయంలో జీహెచ్‌ఎంసీ ప్రత్యేక చొరవ తీసుకుంటోంది. 30 సర్కిళ్లకు ప్రతినెలా ర్యాంకులు ఇస్తుండడంతో మేము కూడా జీవీపీలను తొలగించడం, ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్దకు వచ్చే రిక్షాల్లో వేసేలా చూడాలని పారిశుధ్య కార్మికులతో పాటు ఎస్‌ఎఫ్‌ఏలకు సూచనలు చేశాం. గత నెలలో కూకట్‌పల్లికి 5వ ర్యాంకు వచ్చింది.

డస్ట్‌బిన్లు పెట్టుకోకపోతే ఎస్‌ఎఫ్‌ఏలకు జరిమానా నిజమేనా?

టిఫిన్ సెంటర్లు, టీ స్టాల్స్ ఇతరత్రా చిరు వ్యాపారులు వారి దుకాణాల వద్ద తడి, పొడి వేర్వేరుగా వేసేలా డస్ట్‌బిన్లను ఏర్పాటు చేసుకోవాలి. డస్ట్‌బిన్‌లు పెట్టుకోకపోతే దుకాణ దారులకు రూ.500, పెద్ద హోటల్స్, రెస్టారెంట్స్‌కు రూ.10వేలు జరిమానా వేస్తాం. ఎస్‌ఎఫ్‌ఏ పరిధిలో మూడు గ్రూపులు 21మంది కార్మికులు ఉన్న ప్రాంతంలో దుకాణాల నిర్వాహకులు డబ్బాలు పెట్టుకునేలా వివరించాలి. పని చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే జరిమానా వేస్తామని హెచ్చరించాం.

ప్రజలకు మీరు ఇచ్చే సూచనలు ఏమిటి ?

మేము ప్రజల కోసం పనిచేసే సేవకులమని గుర్తించాలి. మా పరిధిలో ఏమున్నా వాటిని పరిష్కరించే బాధ్యత తీసుకుంటాం. ప్రతి సోమవారం ప్రజావాణితో పాటు అన్నీ పని దినాల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నేరుగా మమ్మల్ని కలిసి సమస్యను చెబితే వాటి పరిష్కారానికి కృషి చేస్తాం.

మూసాపేట్ సర్కిల్ అభివృద్ధికి ప్రణాళిక ఏంటి?

భారతి వంశీకృష్ణ: మూసాపేట్ గూడ్‌షెడ్డు రోడ్డు నుంచి ఆంజనేయనగర్ చౌరస్తా వరకు ప్రధాన రహదారి విస్తరణపై దృష్టిసారించాం. ట్రాఫిక్ ఫ్రీ కోసం ఎక్కడెక్కడ యూటర్న్‌లు తెరవాలి, మూసేయాలనే దానిపై పరిశీలించి చర్య లు తీసుకుంటాం. ఫుట్ వోవర్ బ్రిడ్జీలు, సెంట్రల్ మీడియన్, ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించి పాదాచారులకు అందుబాటులోకి తెస్తాం.

బండి గంగాధర్: నేను బాధ్యతలు చేపట్టినప్పటి నుంచీ సమగ్ర కుటుంబ సర్వే, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల సర్వే జరుగుతోంది. అన్ని డివిజన్లు తిరిగా. పారిశుధ్యంలో మెరుగుపడ్డాం. సర్కిల్ పరిధిలో ఇద్దరు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఆరుగురు కార్పొరేటర్లు ఉన్నారు. వారి సూచనలు, సలహాలు తీసుకొని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతాం.



సెయింట్ మణికొండ క్యాంపస్‌లో నిర్వహించిన ఇండియా రీడింగ్ ఒలంపియాడ్‌లో పాల్గొన్న విద్యార్థినులు

సెయింట్‌లో లిటరసీ ఫెస్టివల్

హైదరాబాద్ సిటీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ ఐటీ కంపెనీ సెయింట్ మణికొండ క్యాంపస్‌లో ఆదివారం ఇండియా రీడింగ్ ఒలంపియాడ్‌ను నిర్వహించారు. ఫుడ్ ఫర్ థాట్ ఫౌండేషన్, సైయింట్ ఫౌండేషన్, ఎమెస్కో బుక్స్ సంయుక్తంగా నిర్వహించిన ఒలంపియాడ్‌లో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారని సైయింట్ చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ ప్రభాకర్ ఆట్ల తెలిపారు. దేశ వ్యాప్తంగా 12 పాఠశాలల విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు.

ప్రారంభానికి ముందే ధ్వంసం

- రాజీవ్ గాంధీనగర్‌లో నిర్మిస్తున్న నూతన కమ్యూనిటీ హాల్
- కిటికీల అద్దాలను పగులగొట్టిన ఆకతాయిలు
- చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు

అల్లాపూర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ భవనం దాని ప్రారంభానికి ముందే ధ్వంసం అవుతోంది.

రాజీవ్‌గాంధీ నగర్‌లో ఇది వరకే ఓ కమ్యూనిటీ హాల్ భవనం ఉండేది. దాంట్లోనే బస్తీ దవాఖానాను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించేవారు. ఇదిలా ఉండగా సైబరాబాద్ కమిషనరేట్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్లతో అల్లాపూర్‌లో కూడా కేటాయించారు. సదరు పోలీస్ స్టేషను ఎక్కడ ఏర్పాటు చేయాలన్న అంశాన్ని పరిశీలించిన తర్వాత దాన్ని అప్పటికే అందుబాటులో ఉన్న రాజీవ్ గాంధీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో అధికారులు తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. భవనం పక్కనే ఖాళీ స్థలం కూడా అందుబాటులో ఉండడంతో, వాహనాల పార్కింగు తదితర అంశాల కారణంగా ఏడాది గడచినా అదే భవనంలో పోలీస్ స్టేషన్ కొనసాగుతోంది.

రాజీవ్‌గాంధీ నగర్ వాసుల అవసరాలకు, బస్తీ దవాఖానాకు కావాల్సిన భవనం ఏర్పాటు ప్రశ్నార్థకంగా ఉన్న తరుణంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పోలీస్‌స్టేషన్ సమీపంలో మరింత స్థలం అందుబాటులో ఉండడంతో ఆయా మైదానంలో కొంత ప్లే-గ్రౌండు, కొంత స్థలం నూతన కమ్యూనిటీ హాల్‌కు కేటాయించారు. అక్కడ నిర్మిస్తున్న నూతన భవనం రెండు అంతస్తుల నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధమవుతోంది. తలుపులు, అద్దాల కిటికీలతో ముస్తాబు అవుతూ ఉండగానే కొందరు ఆకతాయిలు కిటికీల అద్దాలు పగులగొట్టారు. ప్రజా అవసరాలకు నిర్మిస్తున్న ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తున్నారంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ స్టేషను పక్కనే ఇలా జరుగుతూండడం విడ్డూరమని, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



రాజీవ్‌గాంధీ నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ భవనం, ధ్వంసమైన కిటికీ అద్దాలు



కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఏర్పాటు చేసిన శిలాఫలకం



సెక్యూరిటీని నియమించాలి

కమ్యూనిటీ హాల్, బస్తీ దవాఖానా అనేది ప్రజా సంపత్తి, ప్రజల ఆస్తి. దాన్ని కాపాడుకోవాలి. కొందరు ఆకతాయిలు కిటికీ అద్దాలు ధ్వంసం చేయడం విచారకరం. అధికారులు సీసీటీవీ లేదా సెక్యూరిటీని నియమించి ఆకతాయిలపై నిఘా ఉంచాలి. అధికారులు ఆకతాయిలకు కౌన్సిలింగ్ ఇచ్చి ప్రజా ఆస్తుల ప్రాముఖ్యతను వివరించాలి.

\- అమ్రేష్ రాజు, బీజేపీ అధికార ప్రతినిధి, కూకట్‌పల్లి

కాలనీల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే కృష్ణారావు



ఎమ్మెల్యేను కలిసిన శ్రవణ్‌కుమార్, చిరంజీవి, కాలనీ సభ్యులు

కూకట్‌పల్లి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కాలనీలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు అన్నారు. ఆదివారం మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్‌తో కలిసి నూతనంగా ఎన్నికైన శక్తినగర్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిశారు. శక్తినగర్ కాలనీలోని కమ్యూనిటీహాల్, సీసీరోడ్లు, యూజీడీలపై కాలనీ నూతన అధ్యక్షుడు చిరంజీవి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శక్తినగర్ కాలనీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు చిరంజీవి ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ, కోశాధికారి, పాండురంగారెడ్డి కమిటీ సభ్యులు అప్పారావు, శ్రీరామ్ రేశ్, రాజశేఖరెడ్డి పాల్గొన్నారు.

నిజాయితీ చాటిన డ్రైవర్, కండక్టరు



బస్సులో మర్చిపోయిన సెల్‌ఫోన్‌ను ప్రయాణికుడికి అప్పగిస్తున్న డిపో ఎస్టీఐ మల్లేశం, డ్రైవర్ రాజ్‌కుమార్

ఫతేనగర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో ఉద్యోగులు నిజాయితీని చాటారు. డిపోకు చెందిన రూట్ నెంబర్ 19 ఎంపీ (మెహిదీపట్నం నుంచి కేపీహెచ్‌బీ) బస్సులో ఓ ప్రయాణికుడు తన మొబైల్ ఫోన్‌ను బస్సులో మర్చి పోయాడు. డ్యూటీలో ఉన్న డ్రైవర్ రాజ్‌కుమార్, కండక్టర్ సరిత ఆ మొబైల్‌ను డ్యూటీ అయిపోయాక డిపో ఎస్టీఐ మల్లేశానికి అప్పగించారు. దీంతో ఫోన్‌లో ఉన్న స్నేహితుల నంబర్‌కు ఫోన్‌చేసి ఆ ప్రయాణికుడిని రప్పించి ఫోన్‌ను అప్పగించాడు. డ్యూటీలో అప్రమత్తంగా ఉండి నిజాయితీగా ఫోన్‌ను అప్పగించిన డ్రైవర్ రాజ్‌కుమార్, కండక్టర్ సరితను డిపో అధికారులు అభినందించారు.

గోవర్ధనగిరి కొండపై కల్యాణ మండపం సీజ్

- ఆలస్యంగా వెలుగులోకి రావడంతో అధికారుల తీరుపై భక్తుల ఆగ్రహం

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ మలేషియన్ టౌన్‌షిప్ ఎదురుగా ఉన్న గోవర్ధనగిరి కొండపై కల్యాణ మండపాన్ని హౌసింగ్ బోర్డు అధికారులు సీజ్ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా హౌసింగ్ బోర్డు స్థలాలను వేలం వేసే ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఆలయం సమీపంలో నిర్మించిన కల్యాణ మండపాన్ని కూడా తొలగించేందుకు అధికార్లు శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నం గుడి మూసివేసిన తర్వాత ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా హౌసింగ్ బోర్డు వెస్టర్న్ డివిజన్ అధికారులు ఎలాంటి పంచనామా లేకుండా సీజ్ చేసిన విషయం ఆదివారం కేపీహెచ్‌బీ ప్రాంతంలో విస్తృత ప్రచారం జరిగింది. సోషల్ మీడియాతో పాటు వివిధ ప్రసార మాధ్యమాల్లో విస్తృతంగా చక్కర్లు కొట్టడంతో భక్తులు ఆలయాన్ని కూడా తొలగిస్తారంటూ భక్తులు ఆవేదనకు గురవుతున్నారు. ఈ విషయమై వెస్టర్న్ డివిజన్ అధికారులను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించేందుకు ప్రయత్నించగా ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం గమనార్హం. భక్తుల ఆవేదనను తెలుసుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు సోమవారం గోవర్ధన గిరి కొండకు వస్తామని ప్రకటన చేశారు. ఆలయాల మీద, భక్తుల మనోభాలను దెబ్బదీసే ప్రయత్నాలు చేస్తే ఎంతకైనా పోరాడతామని భక్తులకు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నేడు ప్రజా ప్రతినిధులు సందర్శించ నుండంతో గోవర్ధనగిరి కొండపై ఏం జరుగనుందోనని కేపీహెచ్‌బీ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సుమారు పది సంవత్సరాల క్రితం కొండపై కల్యాణ మండపం నిర్మించారు.



అధికారులు సీజ్ చేసిన కల్యాణ మండపం

ఎస్సీ వర్గీకరణ అమలులో అధ్యాపకులు కీలక పాత్ర పోషించాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

తార్నాక, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న తలపెట్టిన మాదిగ జాతి అంతిమ పోరాటంలో అధ్యాపకులు కీలక పాత్ర పోషించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల అమలు కోసం ఆదివారం ఓయూలోని ఈసీతీ ఆడిటోరియంలో మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాదిగ అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును తెలంగాణ ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేయడం తగదని హితువు పలికారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో తలపెట్టిన 'వేల గొంతుకలు.. లక్ష డప్పుల' సాంస్కృతిక సమరానికి అధ్యాపకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, నర్సింహ, చేబర్తి యాదగిరి, శ్రీపతి నర్సయ్య, చింతజాన్ విల్సన్, గట్టు మల్లయ్య, ఇస్మాయిల్, కత్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ అధికారి నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ఎర్రగడ్డ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డలోని ప్రభుత్వ చెస్ట్ ఆస్పత్రిలోని ఏఆర్టీ సెంటర్‌లో ఒప్పంద ప్రాతిపదికన మెడికల్ అధికారిని నియమించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ తేదీ లోపు దరఖాస్తులు అందించాలని సూచించారు. ఎంపికైన వారికి నెలకు రూ.72 వేల గౌరవ వేతనం లభిస్తుందని పేర్కొన్నారు. ఎంబీబీఎస్ పూర్తి చేసి, కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు వెల్లడించారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

మియాపూర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం మహారాజ్ గంజ్‌జిల్లా దిగావా గ్రామానికి చెందిన శైలేష్‌యాదవ్(35) కొంతకాలం క్రితం బతుకు దెరువు కోసం నగరానికి వచ్చిహఫీజ్‌పేట ఫ్లైఓవర్ కింద ఉంటూ కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. మద్యానికి బానిస అయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం ప్రేమ్‌నగర్ సమీపంలో స్పృహ తప్పిపడి ఉన్నాడని స్థానికులు మియాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అతడి ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని, మద్యం తాగడం, చలికి అనారోగ్యంతో మృతిచెంది ఉంటాడని ప్రాథమిక విచారణతో తేలినట్టు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బార్లకు లైసెన్స్‌లు ఇప్పిస్తానని మోసం

- రూ. 80 లక్షలు కాజేసిన వ్యక్తిపై కేసు

రాయదుర్గం, జనవరి 19(ఆంధ్రజ్యోతి): బార్లకు లైసెన్స్‌లు ఇప్పిస్తానని పలువురిని మోసం చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వ పెద్దలు, అధికారులతో పరిచయాలు ఉన్నాయని రాయదుర్గం, మాదాపూర్ లాంటి ఖరీదైన ప్రాంతాల్లో బార్‌లకు లైసెన్స్‌లు ఇప్పిస్తానని ఓ వ్యక్తి పలువురుని నమ్మించాడు. నలుగురి నుంచి రూ. 80 లక్షలు కాజేసి మోసగించిన నిందితుడిపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం... వికరాబాద్‌కు చెందిన పవన్(25) బీఫార్మసీ చేశాడు. నగరానికి వచ్చి మోసాలకు అలవాటుపడ్డాడు. తన స్నేహితుడి ద్వారా ఓ రెస్టారెంట్‌లో పరిచయమైన నలుగురిని బార్లకు లైసెన్సులు ఇప్పిస్తానని నిమ్మించాడు. గత ఏడాది ఆగస్టు నుంచి అక్టోబరు వరకు గచ్చిబౌలిలో నివాసముండే నాగార్జున నుంచి రూ.45లక్షలు, మాదాపూర్ అయ్యప్ప సొసైటీకి చెందిన ధర్మారెడ్డి నుంచి రూ. 29లక్షలు, మరో ఇద్దరి నుంచి రూ.11లక్షలు వసూలు చేశాడు. మూడు నెలల తర్వాత మోసపోయామని తెలియడంతో బాధితులు రాయదుర్గం, కూకట్‌పల్లి, మాదాపూర్ పోలీసుస్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసులు దర్యాప్తు చేస్తున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.28, బెండకాయ రూ.35, పచ్చి మిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.28, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.33, గోబిపువ్వు రూ.30, దొండకాయ రూ.45, చిక్కుడుకాయ రూ.45, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.25, క్యాప్సికం రూ.45, ఆలుగడ్డ రూ.28, కీర రూ.28, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.15, కంద రూ.65, ఉల్లిపొరక రూ.45, ఉల్లిగడ్డ రూ.34, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-10, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, పచ్చి బఠాణి రూ.45, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.340, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.50, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.65, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి ఉంటుంది. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధి దీపాలు ఇతరత్రా సమస్యలు ఏమున్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సమాధానం కోరవచ్చు. సర్కిళ్ల పరిధిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోతే వాటి గురించి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో సమ్మర్ యాక్షన్‌లో భాగంగా పనుల కోసం సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆరోఫేజ్, గోకుల్ ప్లాట్స్, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1, ఫేజ్-2 లలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

- **అల్లాపూర్:** అల్లాపూర్ డివిజన్‌లోని సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ ప్రసారంలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ రాకేష్ గౌడ్ తెలిపారు. లైన్ క్లియర్ నిర్వహణ పనుల నిమిత్తం 11 కేవీ పర్వత్ నగర్ ఫీడర్ పరిధిలోని వివేకానందనగర్, పర్వత్‌నగర్, గవర్నమెంట్ హాస్పిటల్ ప్రాంతాల్లో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు.

3 నుంచి మనూలో హ్యాకథాన్ 2025

హైదరాబాద్ సిటీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో ఇంటర్ యూనివర్సిటీ ఇనిస్టిట్యూట్ ఫర్ డాటా ఇనిషియేటివ్ అస్ట్రోనమీ (ఐడీఐఏ), ఇష్లా, డెవలప్‌మెంట్ ఇన్ ఆఫ్రికా రేడియో ఆస్ట్రోనమీ (డీఏఆర్ఏ) సంయుక్త ఆధ్వర్యంలో హ్యాకథాన్‌ను నిర్వహించనున్నట్లు వర్సిటీ అధికారులు తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించే ఈహ్యాకథాన్‌ను ఫిబ్రవరి 3 నుంచి 6వరకు నిర్వహిస్తున్నామని ఈవెంట్ కన్వీనర్ డాక్టర్ ప్రియా హసన్ తెలిపారు.

మహిళా కమిటీ సభ్యులకు అభినందన



కాంగ్రెస్ ఇన్‌చార్జి రమేష్‌ను కలిసిన జిల్లా మహిళా కమిటీ సభ్యులు

బాలానగర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లాకు నూతనంగా ఎన్నికైన మహిళా కమిటీ సభ్యులు ఆదివారం కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్‌ను బాలానగర్ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అధ్యక్షురాలు రాజనేళ్లలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా, కూకట్‌పల్లి నియోజకవర్గ మహిళా కమిటీ సభ్యులు బండి రమేష్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు బండి రమేష్ శాలువాతో సత్కరించి అభినందించారు. రమేష్ మాట్లాడుతూ.. రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ కొండకింది పుష్పారెడ్డి, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షురాలిగా సంధ్యారాణి



సునితా మోగిలరావు నుంచి నియామక పత్రం అందుకుంటున్న సంధ్యారాణి

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ బీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలిగా కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌కు చెందిన సంధ్యారాణి నియమితులయ్యారు. ఈమేరకు ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునితా మోగిలరావు చేతుల మీదుగా సంధ్యారాణి నియామక పత్రం అందుకున్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరేలా చూడాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు.

బీజేపీలో పలువురు చేరిక



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ విశ్వేశ్వరరెడ్డి, రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతోందని, రాబోయే ప్రతి ఎన్నిల్లో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ అన్నారు. ఆదివారం కొండాపూర్, మాదాపూర్, మియాపూర్ డివిజన్లకు చెందిన 50మంది టీడీపీ నాయకులు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వారికి ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతోందన్నారు. కొత్తగా పార్టీలో చేరినవారికి అభినందనలు తెలియజేశారు. పార్టీ ఆదేశాలు, సిద్ధాంతాలకు కట్టుబడి క్రమశిక్షణతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. అమలుకాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేశాయన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు పట్టాభిరాం, ప్రభాకర్‌రావు, అంకమ్మచౌదరి, బ్రహ్మ, శ్రీకాంత్, ప్రభాకర్‌రెడ్డి, సాగర్, నర్సింహతో నాయకులు రాధాకృష్ణయాదవ్, ఎల్లేశ్, జితేందర్, వంశీరెడ్డి, కృష్ణ, మాణిక్‌రావు, శివ, రవీందర్, రత్నం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం



పోటీల్లో గెలుపొందిన విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న విజయ్‌కుమార్

ఖేల్‌కాలనీ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): యువత ప్రతి నిత్యం వ్యాయామం చేస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడంతో పాటు కొత్త ఉత్తేజం వస్తుందని తెలంగాణ ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి కొండ విజయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం వరల్డ్ పవర్ లిఫ్టింగ్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో చందానగర్ హుడాకాలనీలో డిక్రాస్ ఫిట్‌నెస్ స్టూడియోలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీలను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో సరికొత్త హంగులతో ఏర్పాటవుతున్న జిమ్‌లు యువతలో శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు శిక్షణలు ఇస్తున్నాయని తెలిపారు. పవర్‌లిఫ్టింగ్ పోటీలు స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటు చేస్తాయన్నారు. ఈసందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో తెలంగిణ పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు రేఖ, కార్యదర్శి తిరుపతి, సభ్యులు ప్రసాద్, సునీల్‌రాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌ప్రాజెక్టుతో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు



జాతీయ స్థాయికి ఎంపికైన లింగంపల్లి జడ్‌పీహెచ్ పాఠశాల విద్యార్థులు

గచ్చిబౌలి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మండలంలోని లింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అమెజాన్ సంస్థ సహకారంతో క్విస్ట్ అలైన్స్ వారు నిర్వహించిన వర్క్‌షాపులో పాల్గొని విద్యార్థులు ప్రతిభ చాటారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ తెలిపారు. ఈ వర్క్‌షాపులో పాఠశాలకు చెందిన రాగిని, దుర్గప్రసాద్, సైన్స్‌టీచర్ శ్రీకాంత్ సహకారంతో చీఫ్ సెక్యూరిటీ అలారం సిస్టంను తయారు చేశారు. ఈ ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈనెల 21న ఢిల్లీలో జరిగే పోరాటీల్లో విద్యార్థులు పాల్గొనున్నారని తెలిపారు. ఈసందర్భంగా హెచ్ఎం శైలజ మాట్లాడుతూ... తమ విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం సంతోషకరమన్నారు.

కార్మికులు విధులను బాధ్యతగా చేపట్టాలి



పారిశుధ్య కార్మికులు, ఎస్ఎఫ్ఏ మల్లేశ్‌తో మాట్లాడుతున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల రోజువారి హాజరు, నిర్వహిస్తున్న విధులను ఎస్ఎఫ్ఏ మల్లేశ్‌తో మాట్లాడి కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో మొత్తం 30మంది పారిశుధ్య కార్మికులు ఉన్నారని, వారిలో ఐదుగురు వారంతపు సెలవు, ఏడుగురు గైర్హాజరు, మరో ఇద్దరు లాంగ్ లీవ్‌లో ఉండగా 16మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పారిశుధ్య కార్మికులు తమ విధులను బాధ్యతగా నిర్వహించి డివిజన్‌ను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రజలు కూడా తమవంతు బాధ్యతగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా స్వచ్ఛ ఆటో కార్మికులకు ఇవ్వాలన్నారు.

బీజేపీ ఆల్విన్‌కాలనీ అధ్యక్షుడిగా రమేష్



బీజేపీ ఆల్విన్‌కాలనీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన రాజేశ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న రాష్ట్ర, సీనియర్ నాయకులు

హైదర్‌నగర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): బీజేపీ ఆల్విన్‌కాలనీ డివిజన్ అధ్యక్షుడిగా ఎత్తరి రమేష్ ఆదివారం పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్‌రావు, నరేష్, నరేందర్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. అందరూ పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు.







నాడు ఉద్యానవనం..
నేడు కళావిహీనం



ముళ్ల పొదలతో మూసుకుపోయిన క్రీడా పరికరాలు

- చిట్టడివిని తలపిస్తున్న బీహెచ్ఈఎల్ పార్కుల ప్రాంగణం
- ముళ్లపొదలతో మూసుకుపోయిన క్రీడా మైదానం
- పార్కుల అభివృద్ధిని పట్టించుకోని యాజమాన్యం

ఖేల్‌కాలనీ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): పచ్చని చెట్లు.. పచ్చికబయళ్ళు.. పూలమొక్కలు.. స్వచ్ఛమైన గాలితో కళకళలాడే ఉద్యానవనం నేడు కళావిహీనంగా మారింది. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని అతిపెద్ద పార్కుల్లో ఒకటైన ఉద్యానవం నేడు నిర్వహణ లోపంతో చిట్టడివిగా మారుతోంది. ఆలయాలకు ఆనుకొని ప్రశాంత వాతావరణంలో మూడు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఉద్యానవనం నేడు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ముళ్ల పొదలు, పిచ్చిమొక్కలు పెరిగి పార్కును చూస్తేనే భయంకరంగా మారింది.

పశువులకు నిలయాలుగా పార్కులు

పార్కుల నిర్వహణపై అధికారులు దృష్టి సారించక పోవడంతో నేడు పార్కులు కాస్తా పశువులకు నిలయాలుగా మారుతున్నాయి. విద్యుత్ దీపాలు లేకపోవడం, చిన్నారుల ఆహ్లాదం కోసం ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు పూర్తిగా విరిగిపోయి, మొక్కలతో మూసుకుపోవడంతో పార్కులకు రావడం మానేశారు. అన్ని పార్కులకు నీటి వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ నిధుల కొరత సాకుతో యాజమాన్యం పార్కుల నిర్వహణను పూర్తిగా విస్మరించింది. పార్కుల్లో పారిశుధ్య లోపం వల్ల చెత్త కుప్పలు పేరుకుపోతుండడంతో దోమలు వృద్ధి చెంది సమీప నివాసితులకు ఇబ్బందిగా తయారైంది.

కరువైన ఆహ్లాదం

పార్కుకుకు ఆనుకొని రాయసముద్రం అనే అతి పెద్ద చెరువు ఉంది. నీటి కొరత లేనప్పటికీ నిర్వహణ లోపం వల్ల పార్కు కాస్తా బీడుభూమిగా మారుతోంది. ఎండిపోయిన మొక్కలతో ప్రమాదకరంగా తయారైంది. దీంతో క్రీడా పరికాలతో ఉద్యానవనం తన ఉనికిని కోల్పోతుంది. టౌన్‌షిప్‌లోని అన్ని పార్కులను యాజమాన్యం మూసివేయడంతో కార్మికులకు ఆహ్లాదం కరువైంది. కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్న వాగ్దానాలు గుప్పించిన అధికార కార్మిక సంఘం కార్మికులకు కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైంది.

అధికారులకు విన్నవించినా అంతే..

పార్కులను అభివృద్ధి పరచి, సుందరంగా తీర్చిదిద్దాలని కార్మికులు అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ కనీస స్పందన కరువైందని పలువురు వాపోతున్నారు. ప్రజలకు ఆహ్లాదాన్ని అందించాల్సిన పార్కులు అలంకార ప్రాయంగా మారాయి. పచ్చదనంతో కళకళ లాడుతున్న పార్కుల్లో అడుగు పెట్టాలంటే కాలనీ వాసులు జంకుతున్నారు. ఎక్కడ చూసిన పాముల సంచారం... చెట్ల పొదల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుండడం ఇందుకు ప్రధాన కారణం. కాలనీలోని ప్రధాన పార్కుల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి, సుందరీకణ పనులు చేపట్టాలని కార్మికులు యాజమాన్యాన్ని కోరుతున్నారు.

ఎస్సీ, ఎస్టీలకు హక్కులు, రిజర్వేషన్లు కల్పించాలి

ఖేల్‌కాలనీ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బీహెచ్ఈఎల్ ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్, ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ జాతీయ కమిషన్ చైర్మన్ ఫాగన్‌సింగ్‌కి వినతిపత్రం అందజేశారు. జార్ఖండ్ రాంచీలో రెండురోజుల పాటు జరిగిన పార్లమెంటరీ కమిటీ ఎస్సీ-ఎస్టీ సంక్షేమ జాతీయస్థాయి సమావేశానికి బీహెచ్ఈఎల్ రామచంద్రాపురం యూనిట్ నుంచి ఎస్సీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బీహెచ్ఈఎల్‌లో ఎస్సీ-ఎస్టీ ఉద్యోగులకు హక్కులు, కల్పిస్తున్న సౌకర్యాలను, సమస్యలు, వసతులను జాతీయ చైర్మన్‌కు వివరించారు. డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ బలహీన వర్గాల అభివృద్ధికి రిజర్వేషన్లను పొందుపరిచారని, కాగా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని తెలిపారు. పల్లెల్లో నివసిస్తున్న అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు సక్రమంగా అందేలా చేడాలని కోరారు. రిజర్వేషన్‌తో ఉద్యోగం పొంది కుటుంబం జీవనంగా సాగిస్తున్న సమయంలో, అకస్మాత్తుగా కుటుంబానికి పెద్ద దిక్కైన ఉద్యోగి మరణిస్తే తక్షణమే ఆ కుటుంబంలో ఉన్న అర్హుడైన వారికి అర్హతనుబట్టి ఉద్యోగం ఇచ్చేలా కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగ భర్తీల్లో కల్పించిన రిజర్వేషన్లు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఎస్సీ ఎస్టీ పార్లమెంటరీ కమిటీ జాతీయ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఫాగన్‌సింగ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



కమిషన్ జాతీయ చైర్మన్ ఫాగన్‌సింగ్‌కు భెల్ అసోసియేషన్ కార్యక్రమాలు తెలుపుతున్న అధ్యక్షుడు సురేందర్

ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

హైదర్‌నగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పీఎన్ఆర్ కాంప్లెక్స్‌లో జరిగిన ఆర్ వన్ గ్లోబల్ కన్సల్టెన్సీ సర్వీసెస్, ఆస్ట్రేలియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా గాంధీ మాట్లాడుతూ... విదేశాల్లో అతిథి సేవలకై ప్రత్యేక కోర్సు, మేనేజ్‌మెంట్ కోర్సులు నిర్వహిస్తూ హైదరాబాద్‌లో సేవలు అందిస్తున్న ఆర్ వన్ గ్లోబల్ హాస్పిటల్ సంస్థకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్య వ్యక్తిగత పురోగతికి మాత్రమే కాదు, ప్రపంచ సమగ్రతకు, సమానత్వానికి, శాంతికి మార్గదర్శకశక్తిగా పనిచేస్తుందని గాంధీ పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

సమస్యల పరిష్కారానికి కృషి

మియాపూర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): మియాపూర్ శ్రీరంగాపురం కాలనీవాసులు స్థానికంగా ఉన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆదివారం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కలిసి వినతి పత్రం అందజేశారు. కాలనీలో డ్రైనేజీ, మంచినీటి సమస్యను కార్పొరేటర్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిశీలిస్తామన్నారు. దీనిపై ఎమ్మెల్యే గాంధీ, అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. డివిజన్ ప్రజల సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీరంగాపురం కాలనీ అధ్యక్షుడు కేశవ్, కాలనీవాసులు షాబుద్దీన్, శ్రీధర్, సుబ్బారావు, కొండల్‌రావు, రాంగోపాల్, సత్యనారాయణ, రెడ్డినాయక్, అనంతరామ్‌చారి, శ్రీరాములు పాల్గొన్నారు.



కార్పొరేటర్ శ్రీకాంత్‌ను కలిసిన శ్రీరంగాపురం కాలనీ వాసులు

మెడికల్ అధికారి నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ఎర్రగడ్డ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డలోని ప్రభుత్వ చెస్ట్ ఆస్పత్రిలోని ఏఆర్టీ సెంటర్‌లో ఒప్పంద ప్రాతిపదికన మెడికల్ అధికారిని నియమించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ తేదీ లోపు దరఖాస్తులు అందించాలని సూచించారు. ఎంపికైన వారికి నెలకు రూ.72 వేల గౌరవ వేతనం లభిస్తుందని పేర్కొన్నారు. ఎంబీబీఎస్ పూర్తి చేసి, కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు వెల్లడించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, జనవరి 19(ఆంధ్రజ్యోతి): పీజేఆర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 గంటల నుంచి 1 వరకు టెలికాంనగర్, బీఎస్ఎన్ఎల్, ఆర్‌టీటీసీ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. టెలికాంనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదన్నార.

నేడు సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

గచ్చిబౌలి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో రూ. కోటితో సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శంకుస్థాపన చేస్తారని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తెలిపారు. సోమవారం ఉదయం 11గంటలకు శిల్పాగార్డెన్స్ కాలనీలో రూ.60లక్షలతో సీసీరోడ్డు, క్రాంతివనం కాలనీలో సుమారు రూ. 20లక్షలో సీసీరోడ్డు, కేఎన్ఆర్ ప్రైడ్ కాలనీలో రూ. 20లక్షలతో సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే గాంధీతో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, ఉపకమిషనర్లు పాల్గొంటారని తెలిపారు.

3 నుంచి మనూలో హ్యాకథాన్ 2025

హైదరాబాద్ సిటీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో ఇంటర్ యూనివర్సిటీ ఇనిస్టిట్యూట్ ఫర్ డాటా ఇనిషియేటివ్ ఆస్ట్రోనమీ (ఐడీఐఏ), ఇష్లూ, డెవలప్‌మెంట్ ఇన్ ఆఫ్రికా రేడియో ఆస్ట్రోనమీ (డీఏఆర్ఏ) సంయుక్త ఆధ్వర్యంలో హ్యాకథాన్‌ను నిర్వహించనున్నట్టు వర్సిటీ అధికారులు తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ హ్యాకథాన్‌ను ఫిబ్రవరి 3 నుంచి 6 వరకు నిర్వహిస్తున్నామని ఈవెంట్ కన్వీనర్ డాక్టర్ ప్రియా హసన్ తెలిపారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

మియాపూర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం మహారాజ్ గంజ్‌జిల్లా దిగావా గ్రామానికి చెందిన శైలేష్‌యాదవ్(35) కొంతకాలం క్రితం బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి హఫీజ్‌పేట ఫ్లైఓవర్ కింద ఉంటూ కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. మద్యానికి బానిస అయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం ప్రేమ్‌నగర్ సమీపంలో స్పృహ తప్పిపడి ఉన్నాడని స్థానికులు మియాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అతడి ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని, మద్యం తాగడం, చలికి అనారోగ్యంతో మృతిచెంది ఉంటాడని ప్రాథమిక విచారణతో తేలినట్టు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బార్లకు లైసెన్స్‌లు ఇప్పిస్తానని మోసం

- రూ. 80 లక్షలు కాజేసిన వ్యక్తిపై కేసు

రాయదుర్గం, జనవరి 19(ఆంధ్రజ్యోతి): బార్లకు లైసెన్స్‌లు ఇప్పిస్తానని పలువురిని మోసం చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వ పెద్దలు, అధికారులతో పరిచయాలు ఉన్నాయని రాయదుర్గం, మాదాపూర్ లాంటి ఖరీదైన ప్రాంతాల్లో బార్‌లకు లైసెన్స్‌లు ఇప్పిస్తానని ఓ వ్యక్తి పలువురుని నమ్మించాడు. నలుగురి నుంచి రూ. 80 లక్షలు కాజేసి మోసగించిన నిందితుడిపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం... వికరాబాద్‌కు చెందిన పవన్(25) బీఫార్మసీ చేశాడు. నగరానికి వచ్చి మోసాలకు అలవాటుపడ్డాడు. తన స్నేహితుడి ద్వారా ఓ రెస్టారెంట్‌లో పరిచయమైన నలుగురిని బార్లకు లైసెన్సులు ఇప్పిస్తానని నమ్మించా డు. గత ఏడాది ఆగస్టు నుంచి అక్టోబరు వరకు గచ్చిబౌలిలో నివాసముండే నాగార్జున నుంచి రూ.45లక్షలు, మాదాపూర్ అయ్యప్ప సొసైటీకి చెందిన ధర్మారెడ్డి నుంచి రూ. 29లక్షలు, మరో ఇద్దరి నుంచి రూ.11లక్షలు వసూలు చేశాడు. మూడు నెలల తర్వాత మోసపోయామని తెలియడంతో బాధితులు రాయదుర్గం, కూకట్‌పల్లి, మాదాపూర్ పోలీసుస్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసులు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమతిచ్చిన వారే కూల్చితే ఎలా?

అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం

దుండిగల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : బౌరంపేట్ సర్వే నంబరు 259 సతీష్ లేఔట్‌లో ఓ మహిళ సొంత ప్లాట్‌లో ప్రహరీ నిర్మాణానికి అన్ని డాక్యుమెంట్లు మున్సిపల్ అధికారులకు సమర్పించి అనుమతి పొందింది. ఆ తర్వాత లక్షలు వెచ్చించి ప్లాట్ చుట్టూ కాంపౌండ్‌వాల్ నిర్మించుకుంది. ఆ విషయం తెలిసినా మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు కమిషనర్ ఆదేశాలున్నాయని ప్రహరీని కూల్చివేసి వెళ్లిపోయారు. అనుమతి ఇచ్చిన అధికారులే ఇలా కూల్చి వేయించడంపై నిర్మాణదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వెలుస్తున్న షెడ్ల నిర్మాణంపై చర్యలు తీసుకోకుండా అనుమతులు ఇచ్చిన నిర్మాణాలనే కూల్చివేయడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



అనుమతులున్నా కూల్చి వేసిన ప్రహరీ

అనుమతితోనే నిర్మించా?



బౌరంపేట గ్రామంలోని సతీష్ లేఔట్‌లో 300 గజాల స్థలంలో తాను నవంబరులో మున్సిపల్ అధికారులకు పూర్తి డాక్యుమెంట్లు అందించాను. వాటిని పరిశీలించి ప్రహరీ నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. కానీ ఈ రోజు సమాచారం ఇవ్వకుండా అర్ధాంతరంగా వచ్చి జేసీబీతో నేలమట్టం చేశారు. ఇదేమని అడిగితే కమిషనర్ ఆదేశాలున్నాయని సిబ్బంది సమాధానం చెప్పకుండా వెళ్లిపోయారు. దీనివల్ల లక్షల్లో నష్టపోయాను. అధికారులు అనుమతితోనే ప్రహరీ నిర్మించాను. అనుమతి ఇచ్చిన వారే కూలిస్తే పరిస్థితి ఏమిటి. మున్సిపల్ చట్టాలను పూర్తిస్థాయిలో తెలుసుకొని చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

- సాయి కిరణ్, బౌరంపేట్

విచ్చలవిడిగా అనుమతులు లేని షెడ్లు

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దొమ్మర పోచంపల్లి, సారేగూడెం, జీపీఆర్ లే-అవుట్‌లో విచ్చలవిడిగా అనుమతులు లేని షెడ్లు వెలుస్తున్నాయి. ఈ విషయమై ఎవరైనా వీటిపై ఫిర్యాదులు చేసినా, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కనీసం చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. కానీ మున్సిపల్ అధికారుల అనుమతులతో నిర్మాణాలు చేపట్టిన వాటిని మాత్రం, నిర్ధాక్షణంగా కనీస సమాచారం ఇవ్వకుండా కూల్చి వేయడం దుండిగల్ మున్సిపల్ అధికారుల పని తీరుకు నిదర్శనంగా మారుతుంది. సారేగూడెం ప్రాంతం నుంచి కలిదిండి లే-అవుట్ దారిలో ఉన్న జీపీఆర్ లే-అవుట్‌లో నివాస గృహాలు కొన్ని వెలుస్తున్నాయి. వీటితోపాటు రెండు వందల నుంచి రెండువందల పైచిలుకు గజాల్లో కనీస అనుమతి లేకుండా విచ్చిలవిడిగా షెడ్లు వెలుస్తున్నాయి. నిర్మాణదశలోనే కట్టడి చేయాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారి అటువైపు కన్నెత్తి చూడటం లేదు. దీనికి తోడు నిర్మాణదారునితో టౌన్ ప్లానింగ్, మున్సిపల్ అధికారులు కుమ్మక్కై పెద్దగా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతో మున్సిపల్ ఖజానాకు చేరాల్సిన ఆదాయం, వారి జేబుల్లోకి వెళుతుందని స్థానికంగా చర్చ నడుస్తుంది. కనీసం ఇప్పటికైనా అధికారులు అనుమతులు లేని షెడ్లపై చర్యలు తీసుకోవాలి.



సారేగూడెం, జీపీఆర్ లే-అవుట్‌లో అనుమతులు లేకుండా నిర్మించిన షెడ్లు



గణేష్‌నగర్‌లో పేరుకుపోయిన చెత్త కుప్పలు



రోడ్డుపక్కన పెరిగిన పిచ్చి మొక్కలు

చెత్తకుప్పలు.. పిచ్చిమొక్కలు

● కుత్బుల్లాపూర్ డివిజన్‌లో పారిశుధ్య నిర్వహణ అధ్వానం

కుత్బుల్లాపూర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య సమస్య తీవ్రరూపంగా మారింది. ఎక్కడ పడితే అక్కడ చెత్త కుప్పలు వెలిశాయి. ప్రధానంగా గణేష్‌నగర్ కాలనీలోని లయన్స్ క్లబ్ డయాగ్నొస్టిక్ రోడ్డులో భారీగా చెత్త కుప్పలు పేరుకుపోయాయి. అదేవిధంగా పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో, దోమలు వ్యాప్తిచెందుతున్నాయి. రాత్రి సమయంలో దోమలుకుట్టడంతో అనారోగ్యాలకు గురవుతున్నామని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ నగరమంటూ ప్రకటనలతో గొప్పలు చెప్పుకునే అధికారులు మా కాలనీపై సవితితల్లి ప్రేమను చూపుతున్నారన్నారు. పరిసరాలను పరిశుభ్రం చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు పారిశుధ్య సిబ్బంది చెత్తనిర్వహణను చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

తొలగిస్తాం

ఈ విషయంపై కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహను వివరణ కోరగా.. చెత్త నిల్వల విషయం తన దృష్టికి రాలేదన్నారు. తక్షణమే కాలనీలలో పర్యటించి చెత్తను తొలగిస్తామన్నారు. మరోసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- నర్సింహ, ఉప కమిషనర్, కుత్బుల్లాపూర్

ఈ కొమ్మలను తొలగించరా?

పేట్‌బషీరాబాద్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్, హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ, ముత్యాలమ్మ కమాన్ నుంచి వచ్చే వీధిలోని విద్యుత్ వైర్లకు చెట్టుకొమ్మలు తగిలి, మంటలు రావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి చెట్టుకొమ్మలను తొలగించాలి.



వైర్లకు తగులుతున్న చెట్టుకొమ్మలు



స్వామి వారిని మొక్కుకుంటున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ప్రజలందరిపై స్వామివారి ఆశీస్సులు ఉండాలి

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

జీడిమెట్ల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : జగద్గిరిగుట్ట డివిజన్‌లోని పోలాలబస్తీలోని శ్రీమల్లిఖార్జునస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మేడాలమ్మ కేతమ్మ శ్రీమల్లిఖార్జునస్వామి కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట వేంకటేశ్వరస్వామి ఆలయ మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పీ.భాస్కర్, పోలే శ్రీకాంత్, నాయకులు జైహింద్, పాపయ్య గౌడ్, నర్సింహ, ఆలయకమిటీ సభ్యులు, అధ్యక్షులు సుజిత్, రాజు, దినేష్‌లు పాల్గొన్నారు.



సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

నృత్య కళాకారిణికి సన్మానం

షాపూర్‌నగర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి, యునెస్కో అంతర్జాయ నృత్య మండలి సభ్యురాలు కుమారి మౌలిక బొల్లినాడిని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా), భారత ప్రజాతంత్ర యువజన సమ్మైక్యల ఆధ్వర్యంలో ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు రావుల స్వాతి, సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు కీలుకాని లక్ష్మణ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం, యూఎస్ఏ అంతట వివిధ వేదికలపై ప్రదర్శనలు ఇస్తూ యునెస్కో అంతర్జాయ నృత్యమండలిలో సభ్యురాలిగా ఎదిగినందుకు గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో దేవదానం, ఆది నాగరాజు, భాష శ్రీనివాస్, సైదులు, తిమ్మప్ప, స్నేహసింగ్ పాల్గొన్నారు.



విద్యుత్ కాంతులలో అమ్మవారు



ప్రత్యేక అలంకరణలో చిత్తారమ్మ అమ్మవారు



ఆలయంలో భక్తుల కోలాహలం

గాజులరామారం..
భక్తజన సందోహం

● స్వర్ణోత్సవాలు కావడంతో భారీగా తరలివచ్చిన భక్తులు
● కిక్కిరిసిపోయిన గాజులరామారం ప్రధాన రహదారి
● మొక్కులు తీర్చుకున్న భక్తకోటి జనం



చిత్తారమ్మ ఆశీర్వాదం తీసుకొంటున్న ఎమ్మెల్యే వివేకానంద్



అమ్మవారిని దర్శించుకొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్



షాపూర్‌నగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం, గాజులరామారం గ్రామ ప్రజల ఇలవేల్పు చిత్తారమ్మదేవి స్వ ర్ణోత్సవ జాతర ఆదివారం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో నెలకొని ఉన్న అమ్మవారి జాతరకు నియోజకవర్గం నుంచే కాక జంట నగరాల నుంచి, రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జాతర తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా గంగిరెద్దుల ఆట పాటలు, అమ్మవారు ఆవహించిన శివసత్తుల నృత్యాలు, తలను బోనంతో మహిళా భక్తులతో ఆలయ ప్రాంగణం హోరెత్తిపోయింది. ఉదయం నుంచే భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో గాజులరామారం రోడ్డు కిక్కిరిసిపోయింది.

జాతరలో పూజలు

ఆదివారం ఉదయం 3 గంటలకు ప్రారంభమైన పూజా కార్యక్రమాలకు భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే క్యూలో నిలబడి మొక్కులను తీర్చుకుని, సంవత్సరం అంతా చల్లాగా చూడమని వేడుకున్నారు. పూజల్లో భాగంగా 3 గంటలకు అమ్మవారికి అభిషేకం, 4 గంటలకు విజయ దర్శనం, తలంబ్రాలతో(ఒడి బియ్యం) అమ్మవారి పూజలు ప్రారంభించారు. ఉదయం 11 గంటలకు బోనాలు, మధ్యాహ్నం 3 గంటలకు ఊరేగింపు గాజులరామారం గ్రామం నుంచి చిత్తారమ్మ దేవాలయం వరకు నిర్వహించారు.



విద్యుత్ కాంతులతో దేవాలయం





గాజులరామారం చిత్తారమ్మ జాతరలో బోనాలతో మహిళలు

ట్రాఫిక్ మళ్ళింపు

పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులకు అసౌకర్యం కలుగకుండా జీడిమెట్ల పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ట్రాఫిక్‌ను మళ్లించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా షాపూర్‌నగర్ నుంచి గాజులరామారం వెళ్ళేవారు ఇబ్బందులు పడ్డారు. జాతరకు వచ్చే భక్తులతో దేవాలయం నంచి షాపూర్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రి వరకు ప్రధాన రహదారి జనంతో నిండిపోవడంతో గుడికి చేరుకొనేందుకు అవస్థలు పడ్డారు.

తరలి వచ్చిన ప్రముఖులు

మహిమ గల తల్లి శ్రీచిత్తారమ్మ దేవి జాతరకు రాజకీయ నాయకులు, ప్రముఖులు హాజరయ్యారు. మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్, బీఆర్ఎస్ పార్లమెంట్ నియోజక వర్గం ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపి.వివేకానంద్‌లు మాట్లాడుతూ కోరి కొలచిన వారి కొంగుబంగారం, భక్తులచే పూజలందుకొంటున్న చిత్తారమ్మ అమ్మవారి దయతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకొన్నారు.

మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, నర్సారెడ్డి భూపతిరెడ్డి, సొంటి పున్నారెడ్డి, అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు, గుడి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



సన్మానం

షాపూర్‌నగర్‌లోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వడ్డెర సంఘం జాతీయ రాష్ట్ర అధ్యక్షులు వేముల లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు వీ.తిరుమలా దేవి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంచెపు రమ, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు సాతాల గోపాల్‌లు కలిసి మాజీమంత్రి సర్వే సత్యనారాయణను సన్మానించారు. - జీడిమెట్ల (ఆంధ్రజ్యోతి)



పట్టు వస్త్రాలు అందజేత

తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గాజులరామారం చిత్తారమ్మదేవికి పట్టు వస్త్రాలు సమర్పించిన టీడీపీ నాయకులు దశరథ్ దంపతులు

- షాపూర్‌నగర్(ఆంధ్రజ్యోతి)

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేపట్టాలి

పేట్‌బషీరాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లోని మహేనగర్ నుంచి కుత్బుల్లాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే మ్యాన్‌హోల్ పగిలిపోయి, మూత ఒక పక్కకు ఒరిగింది. దీంతో మురుగు నీరు పొంగి, రహదారిపై పారుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి మ్యాన్‌హోల్స్‌కు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



మ్యాన్‌హోల్‌లో ఒక పక్కకు ఒరిగిన మూత

బార్లకు లైసెన్స్‌లు ఇప్పిస్తానని.. మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

రాయదుర్గం, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పెద్దలు, అధికారులతో పరిచయాలు ఉన్నాయని రాయదుర్గం, మాదాపూర్ వంటి ఖరీదైన ప్రాంతాల్లో బార్‌లకు లైసెన్స్‌లు ఇప్పిస్తానని పలువురిని నమ్మించాడు. నలుగురి నుంచి రూ.80లక్షలు తీసుకుని మోసగించిన నిందితుడిపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్‌కు చెందిన పవన్(25) బీఫార్మసీ చేశాడు. కాగా నగరానికి వచ్చి మోసాలకు అలవాటుపడ్డాడు. తన స్నేహితుడి ద్వారా ఓ రెస్టారెంట్‌లో పరిచయమైన నలుగురిని బార్లకు లైసెన్సులు ఇప్పిస్తానని నిమ్మించాడు.

గత ఏడాది ఆగస్టు నుంచి అక్టోబరు వరకు గచ్చిబౌలిలో నివాసం ఉండే నాగార్జున నుంచి రూ.45లక్షలు, మాదాపూర్ అయ్యప్ప సొసైటీకి చెందిన ధర్మారెడ్డి నుంచి రూ.29లక్షలు, మరో ఇద్దరి నుంచి రూ.11లక్షలు వసూలు చేశాడు. మూడు నెలల అనంతరం తాము మోసపోయామని గుర్తించి రాయదుర్గం, కూకట్‌పల్లి, మాదాపూర్ పోలీసుస్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

మియాపూర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహారాజ్ గంజ్ జిల్లా దిగావా గ్రామానికి చెందిన శైలేష్ యాదవ్(35) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి హఫీజ్‌పేట ఫ్లైఓవర్ కింద ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. తాగుడుకు బానిసై నిత్యం మద్యం సేవిస్తుండేవాడు. ఈ క్రమంలో ఆదివారం ప్రేమ్‌నగర్ సమీపంలో స్పృహ తప్పిపడి ఉన్నాడని స్థానికులు మియాపూర్ పోలీసులకు సమాచారం అందించగా, సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అతని ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని, మద్యం సేవించడం, చలికి అనారోగ్యంతో మృతిచెంది ఉంటాడని ప్రాథమిక విచారణతో తేలినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అధ్వానంగా అంతర్గత రహదారులు

కుత్బుల్లాపూర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కి ల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అంతర్గత రహదారులు అధ్వానంగా మారా యి. డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్, పద్మానగర్ ఫేజ్-1 కాలనీల్లో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్లను వేయించిన అధికారులు వాటికి ప్యాచ్‌వర్క్‌లు పూర్తిచే యించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. పద్మానగర్ ఫేజ్-1 చివరిరోడ్డు నుంచి ఎన్టీఆర్‌నగర్ వెళ్లే రహదారి, అలాగే ఎన్టీఆర్‌నగర్ ప్రారంభ వీధిలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనివల్ల రాత్రి సమయంలో వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



ఎన్టీఆర్‌నగర్ మొదటి రోడ్డు దుస్థితి

అనుమతిచ్చిన వారే కూల్చితే ఎలా?

అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం

దుండిగల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : బౌరంపేట్ సర్వే నంబరు 259 సతీష్ లేఔట్‌లో ఓ మహిళ సొంత ప్లాట్‌లో ప్రహరీ నిర్మాణానికి అన్ని డాక్యుమెంట్లు మున్సిపల్ అధికారులకు సమర్పించి అనుమతి పొందింది. ఆ తర్వాత లక్షలు వెచ్చించి ప్లాట్ చుట్టూ కాంపౌండ్‌వాల్ నిర్మించుకుంది. ఆ విషయం తెలిసినా మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు కమిషనర్ ఆదేశాలున్నాయని ప్రహరీని కూల్చివేసి వెళ్లిపోయారు. అనుమతి ఇచ్చిన అధికారులే ఇలా కూల్చి వేయించడంపై నిర్మాణదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వెలుస్తున్న షెడ్ల నిర్మాణంపై చర్యలు తీసుకోకుండా అనుమతులు ఇచ్చిన నిర్మాణాలనే కూల్చివేయడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



అనుమతులున్నా కూల్చి వేసిన ప్రహరీ

అనుమతితోనే నిర్మించా?



బౌరంపేట గ్రామంలోని సతీష్ లేఔట్‌లో 300 గజాల స్థలంలో తాను నవంబరులో మున్సిపల్ అధికారులకు పూర్తి డాక్యుమెంట్లు అందించాను. వాటిని పరిశీలించి ప్రహరీ నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. కానీ ఈ రోజు సమాచారం ఇవ్వకుండా అర్ధాంతరంగా వచ్చి జేసీబీతో నేలమట్టం చేశారు. ఇదేమని అడిగితే కమిషనర్ ఆదేశాలున్నాయని సిబ్బంది సమాధానం చెప్పకుండా వెళ్లిపోయారు. దీనివల్ల లక్షల్లో నష్టపోయాను. అధికారులు అనుమతితోనే ప్రహరీ నిర్మించాను. అనుమతి ఇచ్చిన వారే కూలిస్తే పరిస్థితి ఏమిటి. మున్సిపల్ చట్టాలను పూర్తిస్థాయిలో తెలుసుకొని చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

- సాయి కిరణ్, బౌరంపేట్

విచ్చలవిడిగా అనుమతులు లేని షెడ్లు

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దొమ్మర పోచంపల్లి, సారేగూడెం, జీపీఆర్ లే-అవుట్‌లో విచ్చలవిడిగా అనుమతులు లేని షెడ్లు వెలుస్తున్నాయి. ఈ విషయమై ఎవరైనా వీటిపై ఫిర్యాదులు చేసినా, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కనీసం చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. కానీ మున్సిపల్ అధికారుల అనుమతులతో నిర్మాణాలు చేపట్టిన వాటిని మాత్రం, నిర్ధాక్షణంగా కనీస సమాచారం ఇవ్వకుండా కూల్చి వేయడం దుండిగల్ మున్సిపల్ అధికారుల పని తీరుకు నిదర్శనంగా మారుతుంది. సారేగూడెం ప్రాంతం నుంచి కలిదిండి లే-అవుట్ దారిలో ఉన్న జీపీఆర్ లే-అవుట్‌లో నివాస గృహాలు కొన్ని వెలుస్తున్నాయి. వీటితోపాటు రెండు వందల నుంచి రెండువందల పైచిలుకు గజాల్లో కనీస అనుమతి లేకుండా విచ్చిలవిడిగా షెడ్లు వెలుస్తున్నాయి. నిర్మాణదశలోనే కట్టడి చేయాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారి అటువైపు కన్నెత్తి చూడటం లేదు. దీనికి తోడు నిర్మాణదారునితో టౌన్ ప్లానింగ్, మున్సిపల్ అధికారులు కుమ్మక్కై పెద్దగా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతో మున్సిపల్ ఖజానాకు చేరాల్సిన ఆదాయం, వారి జేబుల్లోకి వెళుతుందని స్థానికంగా చర్చ నడుస్తుంది. కనీసం ఇప్పటికైనా అధికారులు అనుమతులు లేని షెడ్లపై చర్యలు తీసుకోవాలి.



సారేగూడెం, జీపీఆర్ లే-అవుట్‌లో అనుమతులు లేకుండా వెలసిన షెడ్లు



కాలనీలో తిరుగుతున్న శునకాలు

వీధి కుక్కలను తరలించాలి

పేట్‌బషీరాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లోని వీధుల్లో శునకాలు ప్రజలను భయాందళనకు గురిచేస్తున్నాయని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. కాలనీలో గుంపులుగా వీధి శునకాలు తిరుగుతుండటం నిత్యకృత్యంగా మారింది.

జీడిమెట్ల డివిజన్‌లోని హెచ్ఏఎల్ రాఘవేంద్రకాలనీలో వీటివల్ల వీధుల్లో తిరగలేకపోతున్నామని ఆ ప్రాంతవాసులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల 8 సంవత్సరాల బాలుడిని నాలుగు కుక్కలు గాయపరిచిన సంఘటన విదితమే. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి శునకాలను తరలించాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.